
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
18 జూలై 2025
పేజీలు : 08



## పత్రాలు శంషిగూడకు.. భవనం ఎల్లమ్మ బండకు

# భూమి ఎవరి జేబులోకి

### రోశయ్య బంధువుల పేరుతో ఎల్లమ్మబండలో భూ కబ్జా


LOCATION SKETCH SHOWING THE SY NO 29/269/P
SITUATED AT SHAMSIGUDA (V) BALANAGAR(M)
R. R. DIST.
SY NO 29
TO GATLLA RAMARAM
FROM KPHB

### నకిలీ పత్రాలతో భారీ భవన నిర్మాణం

- అక్రమ నిర్మాణానికి రాజకీయ కాపు? ఎల్లమ్మబండ హాట్‌స్పాట్!
- కాగితంపై రాత, భూమిపై ఎత్తు: నిబంధనల ఉల్లంఘన
- రోశయ్య పేరిట అక్రమ నిర్మాణం? బాధితుడి బహిరంగ ఆరోపణలు!
- భూమి కబ్జాల్లో... అధికారులే రెవెన్యూ మ్యాప్‌లను మార్చేస్తున్నారా?
- టౌన్ ప్లానింగ్‌లో వీడని మత్తు? అతిక్రమణ పర్మిట్‌పై చర్యలేవి!
- భూ సర్వేలో మోసం.. ఆపై బెదిరింపులు.. నిర్మాణల జోరు

**కూకట్ పల్లి, జులై 17(జనంసాక్షి):** ఎల్లమ్మబండలో భూ వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా. మాజీ సీఎం రోశయ్య మా బంధువులే అంటూ సర్వే నంబరు 32 లోని పత్రాలతో అనుమతులు పొంది 57 సర్వేలో అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. బాధితుడైన ఖాజా షుజాఉద్దీన్ గురువారం, మీడియా సమావేశంలో తన సమస్యను వెల్లడించారు. ఆయన ఆరోపణల ప్రకారం, తమ కుటుంబానికి చెందిన సర్వే నంబర్ 57 లోని స్థలాన్ని రేణిగుంట్ల శ్రీదేవి అనే మహిళ అక్రమంగా ఆక్రమించి, ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తోందని, ఈ భవనం పూర్తిగా తప్పుడు పత్రాల సహకారంతో అనుమతులు పొంది, తమకు వేధింపులకు గురిచేస్తుందని పేరుకున్నారు. శ్రీదేవి అనుమతులు పొందిన పత్రాలు, శంషిగూడలోని సర్వే నంబర్ 32కు సంబంధించినవని. కానీ, నిర్మాణం జరుగుతున్నది సర్వే నంబర్ 57లోని దని ఖాజా షుజాఉద్దీన్ అన్నారు. ఆమె చూపిస్తున్న

➤ మిగతా 2లో..





## రైతు ప్రాణం తీసిన లైన్‌మెన్!

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతు మృతి
- లైన్ మెన్ విద్యుత్ అధికారులపై కేసు నమోదు







**రంగారెడ్డిజిల్లా ప్రతినిథి/ జిల్లేడు చౌదర్ గూడెం (జనంసాక్షి) :**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతు మృత్యువాత పడ్డాడు పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని గాలిగూడా గ్రామానికి చెందిన క్యాత్రమౌనీ నర్సింలు అదే గ్రామంలో కరెంటు సమస్య ఉండడంతో ఇద్దరు రైతులకు లైన్ మెన్ చెన్నయ్య ఎల్సి ఇచ్చారు ఓ రైతు పని ముగిసిన తర్వాత ఆ రైతు లైన్ మెన్ కు ఫోన్ చేసి చెప్పడంతో మరో రైతుకి ఇచ్చిన ఎల్సి గురించి మరిచి పోయినా లైన్ మెన్ సప్లై ఆన్ చెయ్యడంతో ఒక్కసారిగా విద్యుత్ స్తంభంపై ఉన్న రైతు నర్సింలు కరెంట్ షాక్ కు గురై విద్యుత్ స్తంభంపై నుండి కిందికి పడి మృత్యువాత పడ్డాడు దీంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే రైతు ప్రాణం పోయిందని గ్రామస్తులు లాల్ పహాడ్ చౌరస్తా దగ్గర ఆందోళన చేపట్టారు విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఇదే క్రమంలో జిల్లేడు చౌదర్ గూడా మండల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో లైన్ మెన్ తో పాటు విద్యుత్ అధికారిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

## ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



2

### పీర్జాదిగూడలో.. బీఆర్ఎస్ గూటికి చేరిన

## కాంగ్రెస్, బీజేపీ నాయకులు

మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక



2

# ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షా ప్రోత్సాహన్ యోజన ద్వారా విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్

## ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్ ,జూలై 17(జనం సాక్షి):** ప్రధానమంత్రి ఉచ్ఛతర్ శిక్షా ప్రోత్సాహన్ యోజన ద్వారా విద్యార్థు లకు మెరిట్ స్కాలర్ షిప్ పొందే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడే ఈ స్కాలర్ షిప్ పొందాలంటే ఇంటర్ మీడియట్ తత్సమాన పరీక్షను రెగులర్ గా ఉత్తీర్ణులై ఉండాలి అందులో 80% మార్కులు సాధించిన విద్యార్థులు అర్హులు. ఈ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసే విద్యార్థులు వేరే యే ఇతర స్కాలర్ షిప్ పొందుతూ ఉండకూడదు. మరియు కుటుంబ వార్షిక ఆదాయం నాలుగున్నర లక్షల లోపు ఉండాలి. ఇట్టి స్కాలర్ షిప్ కి ఎంపిక అయిన విద్యార్థులకు డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం రూ. 12000 వేల చొప్పు న 4, 5వ సంవత్సరం పోస్ట్ గ్రాడ్యు యేషన్లో సంవత్సరానికి రూ. 20,000/- మంజూరు చేస్తారు. ఎంపికయిన విద్యార్థులు ప్రతీ సంవత్సరం 50% కంటే అధికంగా మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ టి. రాంబాబును 85230 25938 నెంబర్ ద్వారా సంప్రదించ గలరని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 17 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కు చెందిన కళావతి, సింధులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆయన సీఎం సహాయ నిధి పథకం మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం ఇరువురికి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు ఆర్థిక స్తోమత లేని వారు అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పారుశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ జూలై 17 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం లోని చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు డి చందన తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అభినందనీయమని వారు చేసే సేవకు ఎంత ఇచ్చిన తక్కువే అని, శానిటేషన్ సిబ్బంది ఒక్కరోజు లేకున్న హైద్రాబాద్ హస్త వ్యస్తం అవుతుందని వారితో ప్రతి ఒక్కరు కూడా గౌరవంతో మినగాలని కొనియాడారూ. కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొట్టినాగులపల్లిలో ఘనంగా బోనాలు

**రాజేంద్రనగర్,జులై17(జనం సాక్షి) :** నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో గురువారం బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో గ్రామంలోని మహిళలు సామూహికంగా బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. గ్రామంలోని దేవాలయ వద్ద అన్ని ఏర్పాట్లు చేసిన స్థానిక మాజీ సర్పంచ్ నగేష్ యాదవ్ దంపతులు అమ్మవార్లకు బోనాలు నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి నాగులపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుడాల అరుణ్ కుమార్ స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో టమాటో లారీ బోల్తా

**రాజేంద్రనగర్, జులై 17 (జనం సాక్షి)**



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్లో టమాట లోడ్తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. గురువారం ఉదయం రాజేంద్రనగర్ డైరీ ఫార్మ్ చౌరస్తా వద్ద పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్వే పిల్లర్ నెం216 వద్ద ఈ ఘటన జరిగింది. భారీ లోడుతో శంషాబాద్ నుంచి గుడిమల్కాపూర్ వెళ్తున్న ఈ లారీ ఒక్కసారిగా డివైడర్ను ఢీ కొట్టి అదుపుతప్పి బోల్తాపడడంతో లారీలోని టమాటాలు పెట్టెలతో రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. దీంతో ఆ రోడ్డుపై వెళ్తున్న జనాలు టొమాటోల సంచులలో తీసుకు వెళ్లారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్ చాకచక్యంగా తప్పించుకొని స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదానికి అత్యంత వేగమే కారణమని స్థానికులు తెలిపారు.ఈ ఘటన స్థలానికి రాజేంద్రనగర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు చేరుకొని టమాటాలను అక్కడి నుంచి తొలగించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అర్థ నగ్న ప్రదర్శన

## గ్రామంలో 393వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**తలకొండపల్లి జూలై 17(జనంసాక్షి):**



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గత సంవత్సర కాలంగా రిలే నిరహార దీక్షలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం గ్రామ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో 393వ రోజు అర్థ నగ్న ప్రదర్శనతో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లాలో చివరి గ్రామమైన గట్టు ఇప్పలపల్లి గ్రామం విద్యా, వైద్యం,రవాణా రంగాలలో వెనుకబడిందని, అతి పెద్ద గ్రామమైన మా ఊరు అభివృద్ధి చెందాలంటే నూతన మండల ఏర్పాటే శరణ్యమని అన్నారు.గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో 393 రోజులుగా దీక్షలు చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ప్రభుత్వ అధికారులు కనీసం స్పందించడం లేదని వాపోయారు.మా ఓట్లు కావాలి కానీ మా సమస్యలను పట్టించుకోరా అని విమర్శించారు. ప్రజాభిష్టం మేరకు,గతంలో మాట ఇచ్చిన ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మండల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరారు.లేనిచో తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేస్తామన్నారు. మండలం ఏర్పాటు కొరకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ముకురాల అశోక్ గౌడ్,మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, ఏదుల శరత్ చంద్ర, ఏదుల అనీల్,జినుకుంట్ల శేఖర్,ముకురాల ఆంజ నేయులు గౌడ్, ఏదుల అశోక్,చింతలపల్లి శరత్చంద్ర శర్మ, కొండల్, కొమ్ము రమేష్,దుబ్బ విజయ్,జోలం రమేష్,మండల వెంకటేష్, ముకురాల మహేష్, కొమురయ్య,మండల రాజు, దేవా.జి, దసరానాయక్, నరసింహ,జంగయ్య, మాధవాచారి, వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్రాలు శంషిగూడకు.. భవనం ఎల్లమ్మబండకు!

# భూమి ఎవరి జేబులో?

పత్రాల్లో సరిహద్దులు తూర్పు భాగంలో సర్వే నంబర్ 29గా ఉన్నా, రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 29కు పడమర, దక్షిణంలో సర్వే నంబర్ 57 ఉందని తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

### అధికారుల నిర్లక్ష్యం

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, తాము పలుమార్లు రెవెన్యూ, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మాణ అనుమతులను పరిశీలిస్తే స్పష్టంగా తేడాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆమెకు ఇచ్చిన అనుమతులు వేరు, నిర్మాణం జరుగుతున్న ప్రదేశం వేరు, రెండూ వేర్వేరుగా ఉన్నాయని, అయినా అధికారులు కన్నెత్తి చూడటం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు.

### రోశయ్య కుటుంబం పేరుతో బెదిరింపులు

ఖాజా షుజాఉద్దీన్ మీడియాకు వెల్లడించిన మరో ముఖ్యమైన అంశం రేణిగుంట్ల శ్రీదేవి తనను మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత రోశయ్య కుటుంబ సభ్యురాలిగా పరిచయం చేసుకుంటూ, తమను, అధికారులను బెదిరింపులకు గురి చేస్తోంది అని ఆరోపించారు. ఈ రకమైన ఒత్తిడితో అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలేదని ఆయన అభిప్రాయపడ్డారు. తమ స్థలంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఇకపై చర్యలు తీసుకోకపోతే, చట్టపరంగా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ జులై 17 (జనం సాక్షి) :** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామానికి చెందిన లావణ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం మంజూరు చేయించారు. గురువారం చింతల్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపతి మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి కాలే నగేష్, ఎల్లా గౌడ్, నదీమ్ రాయి, బాల మల్లేష్, కాలే గణేష్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

## - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక

**బోడుప్పల్-జనంసాక్షి :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన నాయకులు

## మెరుగైన చికిత్స నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయం



**తలకొండపల్లి (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామనివాసి తల్లోజు సాల్వాచారి విజయవాడలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆసుపత్రిలో వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను కోరారు.ప్రమాద బాధితుడికి చికిత్స నిమిత్తం గాదే రేణురెడ్డి రూ,10 వేలు,శెట్టి రాజశేఖర్ రూ,5 వేలు,కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణురెడ్డి,తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్ రెడ్డి,శెట్టి రాజశేఖర్,ఏదుల మచ్చేందర్,మట్ట అంజయ్య,కల్వ నాగరాజు ఉన్నారు.

# పెట్రోలియం ట్యాంకర్ల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

• సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**నాచారం జూలై 17 (జనంసాక్షి) :** బీపీసీఎల్ యూనిట్‌లో డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక రవాణా కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హిట్‌అండ్‌రన్ కేసుల్లో న్యాయం జరగాలని, కనీస వేతనం రూ.26,000, నైపుణ్య కార్మికులకు రూ.36,000 చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ పాలసీ, ప్రమాద భీమా, విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. డ్రైవర్లపై భారీ జరిమానాలు, శిక్షలు అన్యాయమని, మోటారు వాహనాల చట్టాన్ని న్యాయంగా అమలు చేయాలని అన్నారు. జూలై 9 కార్మిక సమ్మె విజయవంతమైందని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం ఏర్పాటు అభినందనీయం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడుఎర్ర అశోక్ మాట్లాడుతూ బీపీసీఎల్ డ్రైవర్లు, హెల్పర్లు సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం. ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యం అవుతాయని అన్నారు. మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక్కరొక్కరిగా కాకుండా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అవసరమైతే ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జి. శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు మాట్లాడుతూ 12 గంటల పనివిధానం అన్యాయం. 8 గంటల పని విధానాన్ని పాటించాలి. జీవో 282ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సభకు తెలంగాణ పెట్రోల్ లియం చర్లపల్లి యూనిట్ అధ్యక్షుడు పి.గణేష్ అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ జిల్లా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్. బాధ్యుదు బంగారు నర్సింగరావు, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి.వి.సత్యనారాయణ, డంపింగ్ యార్డ్ హెచ్ఐఎంఎస్ డబ్ల్యు యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్, చర్లపల్లి బీపీసీఎల్ యూనిట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు పరీఫ్, మల్లేష్, సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు నాగస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి చెన్నకేశవులు, సభ్యులు మహేష్, రాజారెడ్డి, ఖాజ, కుమారస్వామి, నాగరాజు, గంగాధర్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఐటీసీ మంగళ్‌దీప్ ఆధ్వర్యంలో సిక్స్ సెన్స్ ప్యానెల్



**ఖైరతాబాద్ , జూలై 17 (జనంసాక్షి) :** భారత దేశంలోని ప్రముఖ అగర్ బత్తి బ్రాండ్ అయిన ఐటీసీ మంగళ్‌దీప్, తన సిక్స్ సెన్స్ ప్యానెల్ కార్య క్రమం కింద ప్రత్యేక సువాసన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 30 మంది దృష్టిలో పం ఉన్న వ్యక్తులను హైదరాబాద్‌లో సత్కరించిం దని ఐటిసి అగర్బత్తి, మ్యాచెస్ విభాగం, డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సిక్స్ సెన్స్ ప్యానెల్ సభ్యుల సంఖ్యను 180 మందికి విస్తరించడానికి కూడా దారితీసిందన్నారు. ప్రస్తుతం వీరిలో ప్రముఖ విద్య, వృత్తి పరమైన నేపథ్యాల నుండి పాల్గొంటున్నారని తెలిపారు. 2021లో ప్రారంభించబడిన సిక్స్ సెన్స్ ప్యానెల్‌ను సువాసన అభివృద్ధి ప్రక్రియలో దృష్టి లోపం ఉన్న వ్యక్తులను భాగస్వామ్యం చేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా రూపొందించినట్టు తెలి పారు. చెన్నై, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ లలో 180 మందికి పైగా సభ్యులకు శిక్షణ ఇవ్వబ డిందన్నారు. విస్తరించిన సిక్స్ సెన్స్ ప్యానెల్ ఈ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుం దని, జూన్‌లో రెండు శిక్షణా కార్యక్రమాల ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం సువాసన మూ ల్యాంకన నైపుణ్యాలను పదును పెట్టడం, ఘ్రాణ ఉచ్చారణను మరింత మెరుగు పరచటంపై దృష్టి పెట్టింద న్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారి లో చాలామంది ప్రస్తుతం ఉద్యోగం చేస్తు న్నారని , ఉన్నత విద్యలో నిమగ్నమై ఉన్నా రు లేదా సామా జిక రంగ సంస్థలతో సంబ ంధం కలిగి ఉన్నారని అన్నారు. సిక్స్ సెన్స్ ప్యానెల్ 4 ఏళ్ల క్రితం ప్రారం భమైందన్నారు. ఇప్పుడు మంగళ్‌దీప్ వద్ద ఎంపిక చేసిన సువాసన సమర్పణలను తాము ఎలా అభివృద్ధి చేస్తామన్నారు. మెరుగు పరుస్తా మనే దానిలో అంతర్భాగంగా రూపాంతరం చెందిందన్నారు.

సహజంగా అధిక మైన ఘ్రాణ ఇంద్రియ జ్ఞానం ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేయటం వల్ల సాంప్ర దాయ పరీక్షా పద్ధతులకు మించి విలువైన దృక్పథాలు మాకు లభిస్తున్నాయని, రాబోయే రోజుల్లో దృష్టి లోపం ఉన్న సమాజంతో మరింత అర్థవంత మైన, ఆకర్షణీయమైన భాగస్వామ్యాన్ని చేసుకోవాలని మంగళ్‌దీప్ వద్ద తాము ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు.

## నందివనపర్తిలో పందుల బెడద నుంచి

# గ్రామస్తులకు విముక్తి





**యాచారం, జూలై 17 (జనంసాక్షి):** విచ్చల విడిగా సంచరిస్తున్న పందుల సంచారంతో పరిసరాలన్నీ మురికిమయం కావడంతోపాటు పరిసరాలని అపరిశుభ్రం చేస్తున్నాయని ఎలాగైనా పందుల బెడద నుంచి కాపాడాలని నందివనపర్తికి చెందిన పలువురు గ్రామస్తులు పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్ కు ఇటీవల వినతి అందజేశారు. పందుల బెడద నివారణకు పందుల యజమానులకు అనేక పర్యాయాలు పంచాయితీ కార్యదర్శి నోటీసులు అందజేసిన స్పందించలేదు. దీంతో గురువారం పోలీసుల సహకారంతో పందులను పట్టి వేసి దూర ప్రాంతాలకు తరలించారు. పందులు గ్రామంలో సంచరిస్తూ రోడ్లు ఇతర పరిసరాలు అన్నిటిని మలినం చేస్తున్నాయని ఇకమీదట గ్రామంలో పందులు సంచరిస్తే కఠిన చర్యలు తప్పవని యజమానులకు పంచాయతీ కార్యదర్శి సూచించారు. పందుల పట్టివేతతో పందుల బెడద తప్పిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పందుల బెడద నుంచి గ్రామాన్ని కాపాడిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## బోనాల పండుగ సందర్భంగా

## ఆలయాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి

• కల్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జూలై 17 (జనంసాక్షి):** బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ వారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి భూగర్భ డ్రైనేజ్, రోడ్ల సదుపాయం సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ఆలయాల వద్ద త్రాగునీరు, విద్యుత్ దీపాలు, అధిక రద్దీ ఉన్నచోట్ల బారికేడ్స్ ఏర్పాటు చేయాలని వారు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, బిఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# నోటు పుస్తకాల పంపిణి



**కేశంపేట, జూలై 17 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లే మామిడి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ తన మేనకోడలు హరిప్రియ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు, టై బెల్టులు, పలుకలను అందజేశారు. అనంతరం వాలంటీర్ ఉపాధ్యాయురాలు లావణ్య కు ఒక నెల జీతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు, మాజీ సర్పంచ్ మన్మథ రెడ్డి , నాయకులు జగత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, శేఖర్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, హరి శంకర్ , రమేష్, నరేష్ పాల్గొన్నారు.

## ఏసీబీ సోదాల సమాచారం లీక్

# ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు



**ఉప్పల్ జూలై 17 (జనంసాక్షి) :**హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయి అన్నా ఆరోపణలపై హెచ్?సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు హెచ్?సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ2గా ఉన్న దేవరాజ్?ను తప్ప మిగిలిన అధికారులను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. దేవరాజ్ మాత్రం పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నారు.దేవరాజ్ పరార్ కావడానికి ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డే కారణమని అధికారులు గుర్తించారు.దేవరాజ్ అరెస్ట్?కు సీఐడీ రంగం సిద్ధం చేయగా. అరెస్ట్ సమాచారాన్ని ముందుగానే దేవరాజ్?కు చేరవేశాడు ఎలక్షన్ రెడ్డి. దీంతో దేవరాజ్ సీఐడీకి చిక్కలేదు. సీఐడీ సమాచారాన్ని ముందుగా లీక్ చేసినందుకు సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారు అధికారులు. తనకు సంబంధం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్? సీఏ) వ్యవహారంలో తలదూర్చడంతో ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు అధికారులు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిపో మేనేజర్



**బోడుప్పల్ జూలై 17 (జనంసాక్షి) :** ఆర్టీసీ చెంగిచర్ల డిపో పరిధిలో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు తెలియచేసేం దుకు గాను డయల్ యువర్‌డీ ఎం కార్యక్రమాన్ని నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు 78930 88433 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. చెంగిచర్ల డిపోలోని వివిధ రూట్లలో ప్రయాణికులు ఎదు ర్కొంటున్న సమ స్యలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హయత్ నగర్ గ్రామంలో

# జూలై 27వ తేదిన బోనాల పండగ



**హయత్ నగర్, జూలై 17 (జనంసాక్షి):** హయత్ నగర్ గ్రామంలోని ముదిరాజ్ సహకార సంక్షేమ సంఘం భవనంలో ఈ నెల 27వ తేదిన బోనాల పండుగ నిర్వహణకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి, సమక్షంలో ఏర్పాటు చేసినా సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ గ్రామంలో బోనాల పండుగ అంగరాంగా వైభవం నిర్వహించేందుకు, అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో హయత్ నగర్ గ్రామానికి సంబంధించిన వివిధ కులాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జక్కిడి రాంరెడ్డి కాలనీ నూతన కమిటీ ఎన్నిక



**హయత్ నగర్ జూలై 17 (జనంసాక్షి) :** వనస్థలిపురం, సాహెబ్ నగర్ కలాన్‌లోని జక్కిడి రాంరెడ్డి కాలనీ నూతన కార్యవర్గాన్ని కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జక్కిడి సంజీవరెడ్డి, నూతన అధ్యక్షునిగా పసుపులేటి నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాజేష్, కోశాధికారిగా బి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తిరుమల సంధ్య, సహాయ కార్యదర్శిలుగా పి.సిద్ధార్థ్, ఏ.లక్ష్మణ్, మహిళా కన్వీనర్ బి సంతోష, కమిటీ సభ్యులుగా వి సుధాకర్ రెడ్డి, కే శ్రీకాంత్ గౌడ్, ఎం.వెంకటేష్, తిరుమలేష్, దివ్య అగర్వాల్, ఎస్ కవితలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షుడు పసుపులేటి నాగేందర్ మాట్లాడుతూ నూత న అధ్యక్షుని గా నన్ను ఎన్నుకున్న కాలనీ వాసులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీలో ఉన్న సమస్యలు డ్రైనేజ్, సిసి రోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గుడి నిర్మాణం మొదలగు సమస్యలను కాలనీవా సుల సహాయ సహకారాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను, అధికారుల దృష్టికి తీసుకెళ్లి మన కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేశారు.

## ఉప్పల్‌లో పెద్దమ్మ తల్లి బోనాలు ప్రారంభం



**ఉప్పల్ జూలై 17 (జనంసాక్షి):** చిల్కానగర్‌లోని పెద్దమ్మ తల్లి దేవాల యం లో జూలై 25, 26, 27 తేదీల్లో బోనాల సమర్పణ ఘనంగా జరుగనుందని ఆలయ కమిటీ ఛైర్మన్ అంబటి జగదీష్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణలో జూబ్లీహిల్స్ తర్వాత ఇది పెద్ద దేవాలయమని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 6-11 గంటల వరకు, సాయంత్రం 6-8 గంటల వరకు తల్లి దర్శనం లభిస్తుంది. శుక్రవారాం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, మహాభిషేకాలు నిర్వహిస్తారు.

## ఉత్తమ ప్రభుత్వ ఫార్మసిస్టుగా మునగపాటి వందన



**రాజేంద్రనగర్,జులై17(జనంసాక్షి):** ప్రపంచ జనాభ వారోత్సవాలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని హసన్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఫార్మసిస్టుగా పనిచేస్తున్న మునగపాటి వందన రాజేంద్రనగర్ డివిజన్ ఉత్తమ ఫార్మసిస్టుగా అవార్డును అందుకున్నారు. జిల్లాలోని డిజన్లవారీగా వివిధ వైద్య విభాగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఉత్తమ పనితీరులో డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఫార్మసిస్ట్ మునగపాటి వందన ఉత్తమ పనితీరుతో ఎంపిక కావడం పట్ల ఆ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గురువారం కామినేని హాస్పిటల్లో జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు , జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని విజయ పూర్ణిమ చేతులమీదుగా ఆమె అవార్డు తోపాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారులు, సిబ్బంది తోపాటు మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియే షన్, నవోదయ యూత్ అసోసియేషన్, సత్య సాయి పొదుపు సంఘం ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## దిగిరావయ్యా వాన దేవుడా



**షాబాద్, జులై 17(జనంసాక్షి):** వర్షాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతుల పట్ల ఎందుకింత నీకు కక్ష అని కొమరబండ మాజీ సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ దిగిరావయ్యా వాన దేవుడా అని అన్నారు. గురువారం గ్రామస్తులతో కలిసి వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ డిప్యూటీ సర్పంచ్ ఆవంచ రాజేందర్ రెడ్డి, నాయకులు ఆవంచ దేవేందర్ రెడ్డి, ఉమ్మెతాల రమేష్ లతో కలిసి శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి నీళ్ల అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం గ్రామస్తులతో కలిసి పంట పొలాల మధ్యలో పరమన్న పాయసాలు వండి పంట పొలంలో ఉన్న బండరాళ్లపై పోసి భుజించారు. ఇలాగైనా వాన దేవుడు కనికరించి వర్షాలు సకాలంలో కురుస్తాయని రైతుల పెద్ద నమ్మకం. ఈ కార్యక్రమంలో కుమ్మరి జంగయ్య, గిర్మని పాపయ్య, గంధం రామ చంద్రయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**తాండూరు జులై 17(జనంసాక్షి):** కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని గురువారం తాండూర్ పట్టణంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమాజంలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సామాజిక అంతరాలను కుల వివక్షతను అంటరానితనాన్ని మూఢనమ్మకాలను నిర్మూలించడం కోసం కేవీపీస్ పనిచేస్తున్నదన్నారు. ఈ రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధించుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో దళిత గిరిజనులకు జనాభా ప్రకారం నిధులు కేటాయింపు చేయాలని కుల వివక్ష అంటరానితనంపై నిరంతరం పోరాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు సకాలంలో అందించాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు వసతులు మెరుగుపరచాలని దళిత బహుజనులు అందరికీ ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల నుంచి 300 యూనిట్ల వరకు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తూ అలాగే కులదురహకారా హత్యలు ఎక్కడ జరిగిన వాటిని ప్రశ్నిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తుందని అలాగే దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ దేశంలో దళిత గిరిజన బలహీన వర్గాల మైనారిటీల హక్కుల ఆయుధంగా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర పాలకుల కుట్రలను నిరంతరం ఎండగడుతూ యువకుల్లో ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం పని చేస్తుందని అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న తరుణంలో ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న దళిత బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ కుల మత భాష ప్రాంత లింగ బేధం లేకుండా కల్పించాలని పోరాడుతుందని అన్నారు. అంతేకాకుండా నేడు నిత్యం మతకలహాలు విద్వేషాలు హింస వైపు అడుగులు వేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను యువకులు ప్రజలు అంత సమైక్యంగా ఎదుర్కొంటూ భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ విధమైన దేశ సామాజిక ఆర్థిక రాజకీయ భౌగోళిక అంశాల పైన అవగాహన కల్పించడం కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జులై 22,23,24 తేదీలలో సూర్యపేట పట్టణంలో నిర్వహించడం జరుగుతున్నవి. ఆయా శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎడ్ల సురేష్,నాయకులు నర్సిములు,పకిరప్ప, వెంకటప్ప, ఆనంద్, కృష్ణ, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంఘాల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల, జులై 17 (జనంసాక్షి):** మహిళల సంఘాల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ...స్వయం ఉపాధి కోసం డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటు ఎప్పటికి ఉంటుందన్నారు. మహిళా బాగుంటే ఆ కుటుంబం కూడా బాగుపడుతుందన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా రూ. 4కోట్ల 98లక్షలు, బ్యాంకు రుణాలు రూ.41కోట్ల 10లక్షలను మహిళా డ్వాక్రా సంఘాలకు చెక్కుల రూపేనా అందజేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ...2004 లో వైఎస్సార్ ప్రభుత్వం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చిన పేదలకు ఇందిరమ్మ కలలు కన్న నెరవేర్చామని అన్నారు. మహిళ శక్తి పతకం కింద డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ డివో శ్రీలత, ఆర్డీవో చంద్రకళ, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగి రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచ్ జహాంగీర్, నాలుగు మండలాల వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, నాయకులు, డ్వాక్రా మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

- నాయకుల సందడి, పోతరాజుల విన్యాసాలు



**మొయినాబాద్ జులై 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బోనాల ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు రెండవ రోజు గురువారం మండల పరిధిలోని బాకారం జాగిరి, కేతిరెడ్డి పల్లి గ్రామాల్లో అమ్మవారికి బోనాల నైవేధ్యాన్ని మహిళలు పెద్ద ఎత్తున సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాలలో నాయకులు చేవెళ్ల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలిగపల్లి శ్రీనివాస్ యాదవ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మత్స్యకార రంగారెడ్డి జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్, సర్పంచ్ సంఘం జిల్లా తాజామాజీ ప్రధాన కార్యదర్శి కొత్తవల్లి రాఘవరెడ్డి, వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక చైర్మన్ కొత్తపల్లి తిరుపతిరెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా నియోజకవర్గం అధ్యక్షులు ఎల్గని వెంకటేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా వాటర్ బాటిల్స్ పంపిణీ



**దోమ జులై 17 (జనంసాక్షి):** దోమ మండలం పాలెపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్, శ్రీజ దంపతుల కుమారుడు వేదాన్ష్ గౌడ్ మొదటి పుట్టిన రోజు సందర్భంగా పాలెపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. న్యాయవాది ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకు గాను వాటర్ బాటిల్స్ అందించామన్నారు. ఎదుటి వారికి సహాయం చేయడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిదన్నారు. అందుకే తమ వంతుగా ఈ చిన్న సహాయం చేశామన్నారు. 60 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందించారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఇలా సహాయం చేయడం సంతోషకరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, నర్సిములు గ్రామస్తులు లక్ష్మయ్య, ప్రవీణ్, మణికంఠ, నాగరిగారి నర్సిములు, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించండి

• కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, జూలై 17 (జనంసాక్షి):** బోనాల పండుగ నిర్వాహణకు మన్సూరాబాద్ డివిజన్ లో ప్రముఖ దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ఈ మేరకు సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వంశీ కృష్ణ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో, వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని, పలు అంశాలను లేవనెత్తారు. ఈ సందర్భం గా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదా యాల కు ప్రతీక అని వారు అన్నారు. ఆలయాల వద్ద తగిన మౌలిక సదుపాయా లు, రోడ్లు, డ్రైయినేజ్, విద్యుత్ లైట్లు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు అధికారులకు సూచించారు. వర్ష కాలం దృష్ట్యా డివిజన్ లో ప్రతీచర్య ముందుగానే ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు.

**ఈ సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు**

**ఆలయాల వద్ద తాత్కాలిక తాగునీటి కౌంటర్లు, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలి.**

రద్దీ నియంత్రణ కోసం బ్యారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్లు చేపట్టాలి, బోనాల ఊరేగింపుల మార్గాలలో రోడ్డుల మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శానిటేషన్, కెమికల్ స్ప్రే, పారిశుధ్య సిబ్బంది సమృద్ధిగా మోహరింపు చెయ్యాలి. భద్రత పరంగా పోలీస్ శాఖ, జిహెచ్ఎంసి సమన్వయం తీసుకోవాలని వారు పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లో బోనాల పండుగకు ముందు నుంచే అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరాన్ని వారు తెలియజేశారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులకు అండగా ఉండేలా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, బి.యన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర నిర్మాణాత్మక అభివృద్ధికి భాజపా కట్టుబడి ఉంది

• అజిత్ సేనాపతి

**శేరిలింగంపల్లి, జూన్ 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న నిజమైన నిర్మాణాత్మక అభివృద్ధిని చేపట్టడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా కట్టుబడి ఉందని రంగారెడ్డి జిల్లా భాజపా నేత అజిత్ సేనాపతి పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా కె. రామచందర్ రావు నియమితులైన నేపథ్యంలో గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం శేరిలింగం పల్లి లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిజమైన అభివృద్ధిని కొనసాగించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అదే తరహాలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా



పార్టీని అధికారంలో నిలబెట్టి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ నేతృత్వంలో రాష్ట్రంలో నిర్మాణాత్మక అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని అజిత్ సేనాపతి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్రం సహా దేశంలోని కోట్ల మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలు నిలువు దోపిడికి గురయ్యారని, రెండు ప్రభుత్వాలు కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాయని, ప్రతి కుటుంబంపై లక్షలాది రూపాయల అప్పులు నిలిపిన ఘనత కెసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు.

దేశ సమగ్రతకు, భావి సమాజ నిర్మాణానికి, నిరంతరం దేశ సార్వభౌమత్వాన్ని కోరుకునే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, దేశ స్థితిగతులు, రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మహోన్నత భారత్‌ను నిర్మించడానికి దేశ ప్రజలంతా బిజెపికి బాసటగా నిలవాలన్నారు.

## బూచన్ పల్లి గ్రామంలో చెత్త సేకరణ ట్రాక్టర్ తిరగడం లేదని పంచాయతీ ఎదుట ఆందోళన



**మర్పల్లి జూలై 16 (జనంసాక్షి):** బూచన్ పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా చెత్త సేకరణ ట్రాక్టర్ గ్రామంలో తిరగడం లేదని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్తులు గురువారం ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో చెత్త తీయక పోవడంతో చెత్త ఎక్కడ వేయాలో నని గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాలువలు కూడా శుభ్రం చేయడం లేదని, వీధిలైట్లు కూడా వెలగడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు. వర్షాకాలం కావడంతో ఈగలు, దోమలు ఎక్కువై జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ఆందోళన లో మధుకర్, యాదగిరి, మల్లేశ్, ఖలీల్, శివ, సాయి, చెరన్, చేన్నా రెడ్డి, అంజన్న, రాజు, రాజేందర్ రెడ్డి, రమేశ్, అనిల్, లక్ష్మన్, సతీష్, విజేందర్ రెడ్డి, మలేష్, రవి, మోహన్, బక్కన్న, నర్సింహులు, చెన్నారెడ్డి, సాయి చరణ్, విజేందర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల అద్దెలను సకాలంలో చెల్లించాలి

• రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి



**చేవెళ్ల, జూలై 17 (జనంసాక్షి):** చేవెళ్లఎస్సీ లబిద్దారులకు కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల అద్దెలను సకాలంలో చెల్లించాలని రంగారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ.జె. పద్మావతి తెలిపారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న ఐదు ఎస్సీ కార్పొరేషన్ దుకాణాలను, అలాగే మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో పౌల్ట్రీఫామ్స్ ను రంగా రెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ. జె. పద్మావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ...ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఐదు మంది లబ్దిదారులైన ఎం. యాదయ్య రూ.44 వేలు, బురాన్ విఠలయ్య రూ.19 వేలు, జి.ఈశ్వరయ్య రూ.34 వేలు, గంగి యాదయ్య రూ.41 వేలు, కె. రామస్వామి రూ.50వేల చొప్పున దుకాణాల అద్దెలు చెల్లించక పోవడంతో పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఒక్కొకొక్క దుకాణాకిగాను రూ. 500 చొప్పున అద్దె ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా ఎవ్వరు చెల్లించడం లేదన్నారు. వీరికి నోటిషులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెఖారులోగా పెండిగ్ అద్దెలు చెల్లించకపోతే వాటిని రద్దు చేసి ఇతరులకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు పొందిన వ్యక్తులే వ్యాపారం చేసుకోవాలని ఇక్కడ ఇతరులకు అద్దెకు ఇచ్చారని స్పష్టం చేశారు. అద్దెలు సకాలంలో చేల్లించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రసాద్, యశ్వంత్, చేవెళ్ల మాజీ సర్పంచ్ వెంకటమ్మవిఠలయ్య ఉన్నారు.

## అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు



**మొయినాబాద్ జులై 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బోనాల ఉత్సవాలు అంబరాన్ని అంటా యి. ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు రెండవ రోజు గురువారం మండల పరిధిలోని బాకారం జాగిరి, కేతిరెడ్డి పల్లి గ్రామాల్లో అమ్మ వారికి బోనాల నైవేధ్యాన్ని మహిళలు పెద్ద ఎత్తున సమర్పించారు. ఈ బోనాల ఉ పెద్ద మంగళారంలో మాజీ సర్పంచ్ కోట్ల నరోత్తం రెడ్డి జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసి నాగరాజు చంద్ర రెడ్డి తదితరుల పాల్గొన్నారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్‌లో ఘనంగా అమ్మవార్లకు బోనాల సమర్పణ



**రాజేంద్రనగర్,జులై 17(జనంసాక్షి):** నార్సింగ్ గ్రామంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. వేకువజాము నుంచే అమ్మవార్ల దేవాలయలకు బారులు తీరారు. అమ్మవారి ఆశీర్వాశనం కోసం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నార్సింగ్ గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. సాయంత్రం వరకు కొనసాగిన బోనాల జాతరలో పోతురాజుల విన్యాసాలు, కళాకారుల డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జల్లి వెంకటేష్ ముదిరాజ్, కొల్లూరి కిరణ్ , జల్లి సాయిరాం, కొల్లూరు కైలాష్ తదితరులు పాల్గొని దేవాలయ వద్ద ఏర్పాట్లను నిర్వహించారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి: జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్ జులై 17 (జనంసాక్షి):** లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, పలువురు నాయకులతో కలిసి అంద జేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, దేవర యాంజాల్ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ఛైర్మన్ పేండం లక్ష్మి నారాయణ, ధర్మకర్తలు నాని గళ్ళ హరిగోపాల్,గుడీసేని హరికృష్ణ, మాజీ ఉప సర్పంచ్లు తిరుపతి శంకర్ గౌడ్,దేవరశెట్టి రాజు, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గూడూరు మెహన్ రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్, వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు చింతల బల్వంత్ రెడ్డి, వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యారల ప్రవీణ్ గార్ల చేతుల మీదుగా ఇటీవలే అనారోగ్య పరిస్థితు లతో ఆసుపత్రిలో చికిత్స పొందిన దేవర యాంజాల్ చెందిన సింగోటం జ్యోతి కి 45,000, నాగిరెడ్డి ఉమాకి 28,500, పోతాయిపల్లి చెందిన పూలబొయిన మంజుల కి 45,500 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను పంపిణి చేశారు.